# తరంగాలు

**రిపోర్టర్లు కావలెను**

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

సోమవారం

24 జూన్ 2024

సంపుటి : 02

సంచిక : 20

పేజీలు : 8

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna


- ప్రహసనంగా ధరణి కమిటీ
- మొక్కుబడి సమావేశాలు, సిఫారసులపై భిన్నాభిప్రాయాలు
- ఎండోమెంట్, అటవీ భూములపై తేలని లెక్కలు
- తహసీల్దార్, ఆర్డీవోలకు బదిలీ కాని అధికారాలు
- క్షేత్ర స్థాయిలో ఎక్కడి సమస్యలు అక్కడే
- పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు 3లక్షలు
- డిజిటల్ సంతకం కోసం 1.8 లక్షల ఎకరాలు
- 130 రకాలకుపైగా రెవెన్యూ సమస్యలు
- ధరణి పోర్టలా? భూ భారతా?
- ఏటూ తేల్చుకోలేక పోతున్న సర్కార్




# ముందుకు కదలని ధరణి

తరంగాలు- హైదరాబాద్

రాష్ట్రంలో పేరుకు పోయిన భూ సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన ధరణి కమిటీ ముందుకు కదలడం లేదు. భూ వ్యవస్థలోని లోటుపాట్లను సవరిస్తూ, వాటికి శాశ్వత పరిష్కారం కల్పించేందుకు ఏర్పాటు చేసిన ఈ కమిటీ ప్రహసనంగా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. పోర్టల్‌లో చేయాల్సిన మార్పులు, పలు సిఫారసుల విషయంలో భిన్నాభిప్రాయాలు ఏర్పడటంతోనే ప్రభుత్వానికి నివేదిక సమర్పించడంలో కాలయాపన జరుతున్నదని తెలుస్తోంది. ఫలితంగా ఎక్కడి సమస్యలు అక్కడే పేరుకు పోయాయి. రెండు విడతల్లో చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో దాదాపు లక్షా 20 వేల ఫైళ్లను పరిశీలించి నివేదికలు తయారు చేశామని అధికారులు అంటున్నారు. అయితే అందులో ఒక్క ఆర్డీ కూడా ధరణి పోర్టల్‌లో ఇప్పటి వరకు అప్‌డేట్ కాలేదు. భూ సమస్యల పరిష్కారం కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2020లో తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌తో రాష్ట్రంలో భూసమస్యలు తగ్గక పోగా మరింతగా పెరిగాయి. ఈ పోర్టల్ అమల్లోకి రాకముందు 75 రకాల భూ సమస్యలుంటే, ధరణి వచ్చాక ఆ సమస్యల సంఖ్య 130కి పెరిగిందని భూ నిపుణులు పేర్కొంటున్నారు.

-మిగతా 2 లో



## బెయిల్‌పై స్టేను సవాలు చేస్తూ సుప్రీంకోర్టుకు కేజ్రీవాల్

తరంగాలు-న్యూఢిల్లీ

తన బెయిల్‌పై ఢిల్లీ హైకోర్టు స్టే విధించడాన్ని సవాలు చేస్తూ ఆప్ జాతీయ కన్వీనర్, ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సుప్రీంకోర్టుని ఆశ్రయించారు. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు గురువారం కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. అయితే ఆ బెయిల్ ఉత్తర్వులు కోర్టు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసేలోపే .. స్టే విధించాలంటూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఢిల్లీ హైకోర్టును కోరింది. ఇది అభ్యంతరాలతో కేజ్రీవాల్‌కు ట్రయల్ కోర్టు ఇచ్చిన

-మిగతా 2 లో



## నేడు ఢిల్లీకి సీఎం రేవంత్‌రెడ్డి

-త్వరలో మంత్రివర్గ విస్తరణ ..

తరంగాలు- హైదరాబాద్

త్వరలో రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశముందని ప్రచారం జరుగుతోంది. మలి విస్తరణలో తమకు అవకాశం వస్తుందని పలువురు నేతలు ఎదురుచూస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నెల19న దిల్లీ వెళ్లి పార్టీ అగ్ర నేతలతో సమావేశం కానున్నారు. మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పదవుల భర్తీపైన హైకమాండ్‌తో చర్చించనున్నారని సమాచారం. త్వరలో లోక్‌సభ ఎన్నికలు జరగనుండటంతో ముందుగా

-మిగతా 2 లో




## నీట్ అక్రమాలపై సీబీఐ

-ఎఫ్ఐఆర్ నమోదు

- ముగిసిన నీట్ రీ-ఎగ్జామ్.. సగం మంది డుమ్మా

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా వివాదాస్పదమైన నీట్ ప్రవేశపరీక్ష అక్రమాలపై సీబీఐ ఆదివారం ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. కేంద్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్టు సీబీఐ అధికారి ఒకరు తెలిపారు. సీబీఐ ఆదివారం ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్టు అధికారులు తెలిపారు. నీట్ పరీక్షలో అక్రమాలపై

-మిగతా 2 లో

# నేటి నుంచి పార్లమెంట్

- ప్రొటెం స్పీకర్ నియామకంపై ప్రతిపక్షాల నిరసన
- 26న స్పీకర్ ఎన్నిక 27న రాష్ట్రపతి ప్రసంగం



తరంగాలు-న్యూఢిల్లీ

18వ లోక్‌సభ తొలి సమావేశాలు సోమవారం ప్రారంభం కాబోతున్నాయి. ముందుగా నూతన సభ్యులు ప్రమాణస్వీకారం చేస్తారు. 26వ తేదీన స్పీకర్ ఎన్నిక జరుగుతుంది. పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 27న ప్రసంగిస్తారు. ప్రొటెం స్పీకర్‌గా బీజేపీ నేత, ఏడుసార్లు లోక్‌సభకు ఎన్నికైన భర్తృహరి మెహతాబ్‌ను నియమించడం వివాదానికి దారితీసింది. దీనిపై ప్రతిపక్షాలు సభలో ప్రభుత్వాన్ని నిలదీసే అవకాశం ఉంది. సీనియర్ సభ్యుడైన కాంగ్రెస్ ఎంపీ కె. సురేష్‌ను ప్రొటెం స్పీకర్‌గా నియమించాల్సి ఉండగా ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వ్యవహరించడంపై ప్రతిపక్ష పార్టీలు విమర్శలు కురిపించాయి. మెహతాబ్ వరుసగా ఏడుసార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారని,

-మిగతా 2 లో



## ఓట్లు కావాలి కానీ సీట్లు ఇవ్వొద్దు

- గెలుపు గుర్రాలు కావన్న కుంటిసాకుతో టిక్కెట్ల నిరాకరణ
- రాజకీయంగా తెరమరుగు చేసేందుకు ఎత్తుగడలు
- చట్టసభల్లో నానాటికీ తగ్గిపోతున్న ప్రాతినిధ్యం
- సీపీఐ(ఎం) మినహా.. ముస్లింలపై అన్ని పార్టీలదీ అదే దారి

తరంగాలు-న్యూఢిల్లీ

దేశంలో దాదాపు అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు ముస్లింల ఓట్ల కోసం వెంపర్లాడుతున్నాయే కానీ వారిని చట్టసభలకు పంపేందుకు మాత్రం సుముఖత చూపడం లేదు. హిందూత్వ పార్టీ అయిన బీజేపీ మొదటి

-మిగతా 2 లో

## ఇస్రో 'పుష్పక్' ప్రయోగం సక్సెస్



బెంగళూరు: పునర్వినియోగ వాహకనౌకల (రీయూజబుల్ లాంచ్ వెహికిల్ ల్యాండింగ్ ఎక్స్‌పెరిమెంట్-) సామర్థ్యాన్ని పరీక్షించే ప్రయోగం మూడోసారి విజయవంతమైనట్టు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో వెల్లడించింది. ఈసారి మరింత సవాళ్లతో కూడిన వాతావరణంలో ప్రయోగాన్ని చేపట్టినట్లు తెలిపింది. అంతరిక్షం

-మిగతా 2 లో



## నూతన రాజధానులకు నిధులివ్వండి

- కేంద్రాన్ని కోరిన ఏపీ, ఛత్తీస్‌గఢ్
- ప్రత్యేక గ్రాంట్ అడిగిన కేరళ

న్యూఢిల్లీ : నూతన రాజధానుల అభివృద్ధి కోసం నిధులు అందించాలని ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలు కేంద్రాన్ని కోరాయి. తమ రాష్ట్రాల్లో అమలు చేస్తున్న ప్రాజెక్టులకు ఆర్థికంగా మద్దతు ఇవ్వాలని తమిళనాడు, హర్యానా, ఒడిషాలు అభ్యర్థించాయి. ద్రవ్య సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు రూ.24,000 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ

-మిగతా 2 లో

# ముందుకు కదలని ధరణి

(మొదటి తరువాయి)

ఈ నేపథ్యంలో గత డిసెంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో కొత్తగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ భూ సమస్యల పరిష్కారం కోసం మార్చిలో ధరణి కమిటీని ఏర్పాటు చేసింది. చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ ఆడ్మినిస్ట్రేషన్ నవీన్ మిట్టల్ నేతృత్వంలో ఏర్పాటైన ఈ కమిటీకి నెల రోజుల్లో నివేదిక సమర్పించాలని గడువు విధించారు. నాలుగు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు పూర్తి స్థాయి నివేదిక అందించలేదు. పోర్టల్ అందుబాటులోకి తీసుకొచ్చినప్పుడు తెచ్చిన ఆర్వోఆర్ చట్టం అమలు చేసేందుకు అవసరమైన మార్గదర్శకాలేమీ ధరణిలో లేవు. మండల, డివిజనల్, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఎలాంటి సమస్యలు పరిష్కరించాలో ఏ స్థాయి అధికారికి ఏయే అధికారాలు ఉంటాయన్న మార్గదర్శకాలు పొందుపరచలేదు. వీటికి సంబంధించి ఏవిధమైన సిఫారసులు, సూచనలు చేయాలనే విషయంలో సభ్యుల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయని తెలుస్తున్నది. దీనికి తోడు అటవీ, దేవాదాయ భూముల లెక్కలు కొలిక్కి రావడం లేదు. భూచట్టాలన్నింటిని ఒకే గొడుగు కిందికి తీసుకొచ్చి, కొత్తగా ఆర్ఓఆర్ చట్టం తీసుకురావాల్సిన అవసరముందని సభ్యుల మధ్య ఏకాభిప్రాయం వ్యక్తమవుతున్నప్పటికీ ఏలా ముందుకెళ్లాలనే అంశంలో సమన్వయం లేదని తెలుస్తోంది. అదే సందర్భంలో ధరణి పేరుతోనే పోర్టల్‌ను ఉంచాలా? దాని పేరు మార్చి భూ భారతి పేరుతో కొత్త పోర్టల్‌ను అందుబాటులోకి తేవాలా అనే విషయంలోనూ ప్రభుత్వం ఓ నిర్ణయానికి రాలేక పోతున్నదని సమాచారం.

**పెండింగ్ దరఖాస్తులు 3 లక్షలు**

రెవెన్యూ అధికారుల లెక్కల ప్రకారం ధరణి పోర్టల్‌లో పస్తుతం 1 నుంచి 33 వరకు టెక్నికల్ మాడ్యూల్స్ (టీఎం) ఉన్నాయి. ఈ మాడ్యూళ్లలో పరిష్కారం కోసం గత ప్రభుత్వంలో 2.46 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రెండు దఫాలుగా నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో మరో 60 వేలకు పైగా కొత్తగా దరఖాస్తులు వచ్చాయి. దీంతో మొత్తం ధరఖాస్తుల సంఖ్య 3 లక్షలు దాటాయి. మరో 1.8 లక్షల ఎకరాల భూములకు సంబంధించి డిజిటల్ సంతకాల (డీఎస్) కోసం భూ యాజమానులు ఎదురు చూస్తున్నారు.. ఇవే కాకుండా సాదా బైనామా కోసం 9.5 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని పరిష్కరించేందుకు ధరణి పోర్టల్‌లో ప్రస్తుతం అవకాశం లేదు. అమల్లోకి తెచ్చిన ఆర్వోఆర్-2020 చట్టంలో చిన్నపాటి సవరణ చేస్తే సాదాబైనామా కోసం నిరీక్షిస్తున్న లక్షలాది మంది బాధితులకు న్యాయం జరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో వివిద మాడ్యూల్స్‌లో ఉన్న సమస్యల పరిష్కారం వేగంగా జరిగేందుకు మార్చిలో సీసీఎల్, కలెక్టర్ల వద్ద ఉన్న అధికారాలను ఆర్డీవో, తహసిల్దార్లకు ప్రభుత్వం బదిలీ చేస్తూ నిర్ణయం తీసుకుంది. కాని మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు అధికారా బదిలీ పూర్తి కాలేదు. దాంతో క్షేత్ర స్థాయిలో ఎక్కడి సమస్యలు అక్కడే పేరుకు పోయాయి. అధికారాలను బదిలీ చేస్తే పెండింగ్‌లో ఉన్న 3లక్షల ధరఖాస్తుల్లో సగానికి పైగా పరిష్కారం అయ్యే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# నేటి నుంచి పార్లమెంట్

(మొదటి తరువాయి)

అందువల్ల ఆయనే ప్రొటెం స్పీకర్ పదవికి అర్హుడని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిరిజు చెప్పారు. సురేష్ 1998లో, 2004లో ఓటమి చెందారని, దీంతో ఆయన వరుసగా నాలుగు సార్లు మాత్రమే లోక్‌సభకు ఎన్నికైనట్లు అయిందని వివరణ ఇచ్చారు. సురేష్ గతంలో 1989, 1991, 1996, 1999లో కూడా లోక్‌సభకు ఎన్నికయ్యారు. కాగా ప్రొటెం స్పీకర్‌గా మెహతాబ్ చేత రాష్ట్రపతి ముర్ము సోమవారం రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణస్వీకారం చేయిస్తారు. ఆ తర్వాత ఆయన పార్లమెంటుకు చేరుకొని ఉదయం 11 గంటలకు లోక్‌సభను సమావేశపరుస్తారు. అనంతరం దిగువసభకు ఎన్నికైన సభ్యుల జాబితాను లోక్‌సభ సెక్రటరీ జనరల్ ఉత్పల్ కుమార్ సింగ్ సభ ముందు ఉంచుతారు. తొలుత సభా నాయకుడు నరేంద్ర మోడీ చేత సభ్యుడిగా మెహతాబ్ ప్రమాణస్వీకారం చేయిస్తారు. ఆ తర్వాత%ౌ% స్పీకర్ ఎన్నిక జరిగే వరకూ సభా కార్యక్రమాల నిర్వహణలో తనకు సహకరించేందుకు రాష్ట్రపతి నియమించిన ఛైర్‌పర్సన్ల ప్యానల్‌తో ప్రమాణస్వీకారం చేయిస్తారు. సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించడంలో మెహతాబ్‌కు సహకరించేందుకు కె.సురేష్ (కాంగ్రెస్), టీఆర్ బాలు (డీఎంకే), రాధామోహన్ సింగ్, ఫగ్గన్ సింగ్ కులస్తే (బీజేపీ), సుదీప్ బందోపాధ్యాయ (తృణమూల్ కాంగ్రెస్)లను రాష్ట్రపతి నియమించారు. ఛైర్‌పర్సన్ల ప్యానల్‌తో ప్రమాణస్వీకారం చేయించిన తర్వాత మంత్రులతో ప్రొటెం స్పీకర్ ప్రమాణం చేయిస్తారు. ఆ తర్వాత అక్షర క్రమంలో రాష్ట్రాల వారీగా రెండు రోజుల పాటు సభ్యుల ప్రమాణస్వీకారం కొనసాగుతుంది. స్పీకర్ ఎన్నిక బుధవారం జరుగుతుంది. ఆ వెంటనే ప్రధాని మోడీ తన మంత్రివర్గ సహచరులను సభకు పరిచయం చేస్తారు. పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి 27న ప్రసంగిస్తారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యావాదాలు తెలిపే తీర్మానంపై 28న చర్చ ప్రారంభం అవుతుంది. చర్చకు ప్రధాని మోడీ జులై 2 లేదా 3వ తేదీన సమాధానం ఇస్తారు. కొద్ది రోజుల విరామం తర్వాత బడ్జెట్ సమర్పణ కోసం జూలై 22న లోక్‌సభ సమావేశమవుతుంది.

## ఓట్లు కావాలి
# కానీ సీట్లు ఇవ్వొద్దు

(మొదటి తరువాయి)

నుండీ ముస్లిం వ్యతిరేకతను నింపుకుంది. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్‌తో పాటు ఇతర బీజేపీ యేతర పార్టీలు కూడా ఎన్నికల్లో టిక్కెట్ల కేటాయింపులో ముస్లింలను చిన్నచూపు చూస్తూనే ఉన్నాయి. ఫలితంగా చట్టసభల్లో వారి ప్రాతినిధ్యం నానాటికీ తగ్గిపోతోంది. పరిస్థితి ఇలాగే ఉంటే దేశంలో ముస్లింలకు రాజకీయ ప్రాతినిధ్యమే లేకుండా చేయాలన్న బీజేపీ లక్ష్యం నెరవేరడానికి ఎంతో కాలం పట్టదు. నరేంద్ర మోడీ నూతన క్యాబినెట్‌లో పది మంది దళితులు, 27 మంది ఇతర వెనుకబడిన తరగతులు, ఐదుగురు మతపరమైన మైనారిటీలు, ఏడుగురు మహిళలకు చోటు లభించింది. ఎన్డీఏ తరఫున సిక్కులెవ్వరూ లోక్‌సభకు ఎన్నిక కాలేదు. ఎన్నికల్లో పోటీ చేసిన ఏకైక సిక్కు రవనీత్ సింగ్ బిట్టూ ఓటమి పాలయ్యారు. అయినప్పటికీ బిట్టూతో పాటు సిక్కు మతానికే చెందిన రాజ్యసభ సభ్యుడైన హర్‌దీప్ పూరీకి మంత్రి పదవులు లభించాయి. క్రైస్తవుడైన జార్జ్ కురియన్ ఎన్నికల్లో పోటీ చేయనప్పటికీ ఆయనకూ మంత్రిమండలిలో స్థానం కల్పించారు. తన క్యాబినెట్‌లో అన్ని వర్గాలు, మతాల వారికీ ప్రాతినిధ్యం కల్పించిన ప్రధాని నరేంద్ర మోడీ ముస్లింలను మాత్రం పూర్తిగా విస్మరించారు. ప్రతిపక్షాలదీ అదే దారి 2014 లోక్‌సభ ఎన్నికల్లో వివిధ రాజకీయ పార్టీల తరఫున 320 మంది ముస్లిం అభ్యర్థులు పోటీ చేశారు. ఇటీవలి సార్వత్రిక ఎన్నికల్లో వీరి సంఖ్య 94కు పడిపోయింది. ప్రస్తుతం పార్లమెంటులోనే కాదు%ౌ%రాష్ట్రాల శాసనసభల్లో కూడా బీజేపీకి చెందిన ముస్లిం ప్రతినిధులెవ్వరూ లేరు. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ కూడా ముస్లింలకు సముచిత స్థానాన్ని ఇవ్వడం లేదు. రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్, గుజరాత్ రాష్ట్రాల నుండి ఆ పార్టీ తరఫున ఒక్క ముస్లిం కూడా పోటీ చేయలేదు. ప్రధాన ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ, ఆర్జేడీ, ఎన్సీపీ, సీపీఐ (ఎం) పార్టీలు కలిపి 43 మంది ముస్లిం అభ్యర్థులను మాత్రమే రంగంలోకి దింపాయి. 2019 ఎన్నికల్లో 115 మంది ముస్లిం అభ్యర్థులు పోటీ చేస్తే తాజా ఎన్నికల్లో వారి సంఖ్య మరింత తగ్గిపోయింది. సీపీఐ (ఎం) మాత్రం ఈ పార్టీలన్నింటికీ భిన్నంగా ముస్లింలకు టిక్కెట్ల కేటాయింపులో పెద్ద పీట వేసింది. బెంగాల్ నుండి ఐదుగురిని, కేరళ నుండి నలుగురిని, తెలంగాణ నుండి ఒకరిని%ౌ%మొత్తం పది మంది ముస్లిం అభ్యర్థులను నిలబెట్టింది. ప్రధాన రాజకీయ పార్టీలన్నీ ముస్లిం ఓట్ల కోసం ప్రయత్నించాయే తప్ప టిక్కెట్ల కేటాయింపులో మాత్రం ఆ వర్గాన్ని ఏ మాత్రం పట్టించుకోలేదని, పూర్తిగా విస్మరించాయని అశోకా యూనివర్సిటీకి చెందిన రాజకీయ శాస్త్రవేత్త, చరిత్రకారుడు అలీ ఖాన్ మహమూదాబాద్ చెప్పారు.

# నీట్ అక్రమాలపై సీబీఐ

(మొదటి తరువాయి)

దర్యాప్తును సీబీఐకి అప్పగిస్తున్నట్టు కేంద్రం శనివారం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై నమోదైన ఇతర కేసులను కూడా స్వాధీనం చేసుకునే ప్రక్రియను ప్రారంభించామని ఆ అధికారి తెలిపారు. జాతీయ స్థాయి పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీలు, అక్రమాల నేపథ్యంలో ఆదివారం జరగాల్సిన నీట్ పీజీ ప్రవేశపరీక్షను వాయిదా వేసింది. ప్రతిపక్షాలు, విద్యార్థి సంఘాల ఆందోళనలతో కంటితుడుపు చర్యగా నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ (ఎన్టీఏ) డైరెక్టర్ జనరల్ సుబోధ్‌కుమార్‌ను తొలగించి.. ఆయన స్థానంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ప్రదీప్ సింగ్ ఖరోలాను నియమించింది. ముగిసిన నీట్ రీ-ఎగ్జామ్.. దాదాపు సగం మంది గైర్హాజరు నీట్ పరీక్షలో అక్రమాలు జరిగాయంటూ ఆరోపణలు వెల్లువెత్తుతోన్న వేళ సుప్రీంకోర్టు ఆదేశాలతో గ్రేస్ మార్కులు కలిపిన అభ్యర్థులకు నిర్వహించిన నీట్ రీ-ఎగ్జామ్ ముగిసింది. ఆదివారం (జూన్ 23న) జరిగిన ఈ పరీక్షకు దాదాపు సగం మంది డుమ్మా కొట్టారు! ఏడు సెంటర్లలో మొత్తం 1,563 మందికి మళ్లీ పరీక్ష నిర్వహించగా.. 813మంది మాత్రమే హాజరయ్యారు. 750మంది గైర్హాజరైనట్లు ఎన్‌టీఏ అధికారులు వెల్లడించారు. వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన నీట్-యూజీ 2024 పరీక్షా ఫలితాల్లో ఏకంగా 67మందికి జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకు రావడం పట్ల అనుమానాలు వ్యక్తమైన విషయం తెలిసిందే. దీంతో కొందరు అభ్యర్థులు, పలు సంస్థలు కోర్టును ఆశ్రయించడంతో ఈ వివాదం దేశవ్యాప్తంగా సంచలనం సష్టించింది. పరీక్ష రోజున కొన్ని కేంద్రాల్లో సమయం కోల్పోయిన అభ్యర్థులకు గ్రేస్ మార్కులు కలిపినట్లు ఎన్‌టీఏ

# బెయిల్‌పై స్టేను సవాలు చేస్తూ సుప్రీంకోర్టుకు కేజ్రీవాల్

(మొదటి తరువాయి)

బెయిల్‌పై స్టే విధిస్తూ ఢిల్లీ హైకోర్టు శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. తుది నిర్ణయం కోసం తదుపరి విచారణను మంగళవారం నాటికి వాయిదా వేసింది. దీంతో తన బెయిల్‌పై స్టేను సవాలు చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.

# నేడు ఢిల్లీకి సీఎం రేవంత్‌రెడ్డి

(మొదటి తరువాయి)

పదవుల పంపిణీ ద్వారా పార్టీలో జోష్ తేవాలని భావిస్తున్నారు. లోక్‌సభ అభ్యర్థుల విషయంలోనూ ఇప్పటికే ఒక జాబితా సిద్ధం చేసినట్లు తెలుస్తున్నది. మంత్రివర్గ విస్తరణలో గ్రేటర్ హైదరాబాద్‌కే తొలి ప్రాధాన్యం ఇస్తారని సమాచారం. హైదరాబాద్ నగరంలోని నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ అభ్యర్థులు ఎవరూ ఎన్నికల్లో గెలవలేదు. అయినప్పటికీ నాంపల్లిలో పరాజయం పొందిన ఫిరోజ్‌ఖాన్ మైనార్టీ కోటాలో మంత్రి పదవి కోసం పోటీలో ఉన్నారు. నిజామాబాద్ అర్బన్ స్థానంలో ఓటమి చెందిన షబ్బీర్ అలీకి మంత్రి పదవి ఓకే అయితే ఫిరోజ్‌ఖాన్‌కు అవకాశాలు ఉండకపోవచ్చని సమాచారం. మల్కాజిగిరి నుంచి ఓడిపోయిన మైనంపల్లి హన్మంతరావు కూడా మంత్రి పదవి ఆశిస్తున్నారు. అయితే ఆయన్ను మల్కాజిగిరి లోక్‌సభ స్థానం నుంచి బరిలోకి దింపాలనే ఆలోచన ఉన్నట్లు పార్టీలో ప్రచారం సాగుతోంది. అంజన్‌కుమార్ యాదవ్(ముషీరాబాద్), మధుయాస్కీ(ఎల్బీనగర్)లు కూడా ఎన్నికల్లో ఓడిపోయినా వారి పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయి. షబ్బీర్‌అలీ, అంజన్‌కుమార్‌లకు మంత్రులుగా అవకాశం ఇచ్చి ఎమ్మెల్సీలుగా ఎంపిక చేస్తారని వారి అనుచరులు చెబుతున్నారు. ఆదిలాబాద్ నుంచి గడ్డం వినోద్, వివేక్ సోదరుల మధ్యే మంత్రి పదవి కోసం పోటీ ఉంది. ఇద్దరూ ఢిల్లీలో అగ్రనేతలను కలిసినట్లు తెలుస్తోంది. తనకు అవకాశం ఇస్తారని వివేక్ ధీమాతో ఉన్నారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు కూడా ప్రయత్నిస్తున్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పేరు పరిశీలనలో ఉంది. అదే సమయంలో కీలకమైన హౌం శాఖ ఎవరికైనా అప్పగిస్తారా లేక సీఎం వద్దనే ఉంచుకుంటారా అనే చర్చ కూడా సాగుతోంది. ఇటీవల ఎన్నికల్లో ఓడిపోయిన అభ్యర్థులకు ఏడాది పాటు ఏ పదవీ ఇవ్వకూడదని పార్టీ యోచిస్తున్నట్టు కూడా మరోపక్క ప్రచారం జరుగుతోంది. దాన్నే అమలు చేస్తే మాత్రం ఓటమి చెందిన వారికి మంత్రిపదవులు దక్కే అవకాశం లేదని పార్టీ నేతలు చెబుతున్నారు.

# నూతన రాజధానులకు నిధులివ్వండి

(మొదటి తరువాయి)

అందజేయాలని కేరళ కోరింది. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న ప్రత్యేక ప్యాకేజీ డిమాండ్‌ను నెరవేర్చాలని కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉన్న తెలుగుదేశం పార్టీ కోరుతుందని అందరూ భావించారు. అయితే అమరావతిలో నూతన రాజధాని, పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాలు సహా అనేక ప్రాజెక్టులకు ఆర్థిక సాయం అందించాలని ఆ రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కోరినట్లు అధికార వర్గాలు తెలిపాయి.

రాజధాని ఢిల్లీలో శనివారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో బడ్జెట్ సన్నాహక సమావేశం నిర్వహించారు. దీనికి రాష్ట్రాల ఆర్థిక మంత్రులు హాజరయ్యారు. వివిధ రంగాలలో తమ రాష్ట్రం దేశ ప్రతిష్టను ఇనుమడింపజేస్తోందని, ప్రస్తుత ద్రవ్య ఒత్తిడిని అధిగమించేందుకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని కేరళ ఆర్థిక మంత్రి కేఎన్ బాలగోపాల్ ఈ సందర్భంగా కోరారు. మార్కెట్ రుణాలపై విధించిన పరిమితిని సమీక్షించాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు. బియ్యం, ఇతర వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులపై ఆంక్షలను సడలించాలని ఛత్తీస్‌గఢ్ కోరింది. చెన్నరు మెట్రో రైలు రెండో దశకు బడ్జెట్‌లో రూ.63 వేల కోట్లు కేటయించాలని తమిళనాడు విజ్ఞప్తి చేసింది. కేంద్ర పన్నుల పంపిణీ అంశాన్ని పలు రాష్ట్రాలు ప్రస్తావించాయని నిర్మలా సీతారామన్ చెప్పారు.

# ఇస్రో 'పుష్పక్' ప్రయోగం సక్సెస్

(మొదటి తరువాయి)

నుంచి వచ్చే వాహక నౌక పనితీరు, ల్యాండింగ్ పరిస్థితులను తాజా ప్రయోగం ద్వారా కండ్లకు కట్టినట్లు పేర్కొంది.

అంతరిక్షంలోకి ప్రయోగించిన ఉపగ్రహాల్లోని విడిభాగాలు, వాటిని మోసుకెళ్లే వాహకనౌకల పునరుద్ధరణ దిశగా ఇస్రో ఈ ఆర్ఎల్‌వీ ఎల్ఈఎక్స్ ప్రయోగాలను చేపడుతోంది. తద్వారా ఆర్ఎల్‌వీల అభివృద్ధికి అవసరమైన అత్యంత కీలకమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందడంలో ఇస్రో నైపుణ్యాన్ని తాజా ప్రయోగం పునరుద్ఘాటిస్తున్నట్లు తెలిపింది. ల్యాండింగ్ ఎక్స్‌పెరిమెంట్ సిరీస్‌లో చివరి పరీక్షను కర్నాటక చిత్రదుర్గలోని ఏరోనాటికల్ టెస్ట్ రేంజ్ లో ఆదివారం ఉదయం నిర్వహించినట్టు వెల్లడించింది. ఆర్ఎల్‌వీ ఎల్ఈఎక్స్-01, ఎల్ఈఎక్స్-02 మిషన్ విజయవంతమైన తర్వాత మూడో ప్రయోగాన్ని మరిన్ని సవాళ్లు, తీవ్రమైన గాలి పరిస్థితుల్లో చేపట్టినట్లు తెలిపింది. తద్వారా స్వయంప్రతిపత్తి ల్యాండింగ్ సామర్థ్యాన్ని తిరిగి ప్రదర్శించినట్టు వివరించి

## షానూర్ కి చిరు సన్మానం చేసిన ఉప్పల



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో ఆదివారం రోజు జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో భాగంగా ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ అధ్యక్షులు,పర్యాటక శాఖ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త టిజేయు జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన జనతా టీవీ రిపోర్ట్ ఎండీ షానూర్ కు చిరు సన్మానం చేయడం జరిగింది.

# రుణమాఫీ నిర్ణయం చారిత్రాత్మకం

-వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి...

**తరంగాలు ప్రతినిధి/హన్మకొండ**
రైతలకు రూ.2 లక్షలు ఏకకాలంలో రుణమాఫీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అద్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమమార్క చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ ఏకకాలంలో రుణమాఫీ చేయడం కేవలం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరూపించారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక లక్ష రూపాలను 6



విడుతలుగా చేసారని,కేసిఆర్ కేవలం 11, 930 కోట్ల మాత్రమె చేసారు. పదేళ్ళ బిఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ విషయంలో రైతులను మోసం చేసిందన్నారు. రునమాఫిపై మంత్రివర్గ సమావేశం ఈ నిర్ణయం తీసుకోవడం చాల సంతోషకరమని అన్నారు.రుణ మాఫీ చేస్తే రాజీనామా చేస్తానన్న హరీష్ రావు సిద్ధంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా డిసిసి అధ్యక్షురాలు, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, టిపిసిసి కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు.కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు,కార్పొరేటర్లు పోతుల శ్రీమాన్,సయ్యద్ విజయ శ్రీ రజాలి, మామిండ్ల రాజు,చీకటి శారద ఆనంద్, నసీం జాహన్,వీరగంటి రవీందర్, నలుబోల సతీష్, నాయిని లక్ష్మా రెడ్డి,మొహమ్మద్ అంకుష్,సయ్యద్ రజాలి,డాక్టర్ రామకృష్ణ,బంక సరళ సంపత్ యాదవ్, ఏం.వి. సమతా రాజు, గుంటి స్వప్న, కొంటె సుకన్య,, లహరి, నల్ల సత్యనారాయణ, కట్ట రఘుపాల్ రెడ్డి,తౌటం రవీందర్, సయ్యద్ అజ్గర్,మొహమ్మద్ సమాద్,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ది రైతు పక్షపాత ప్రభుత్వం

- రైతు రుణమాఫీ పై హర్షం
-జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
కాంగ్రెస్ ది రైతు పక్షపాత ప్రభుత్వమని రైతులకు కళ్ళలో వెలుగులు నింపేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తెలిపారు. మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రెండు లక్షల రూపాయలు రైతు రుణమాఫీ కి క్యాబినెట్ ఆమోదం తెలపడంతో ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో డిసిసి అధ్యక్షులు దుర్గాప్రసాద్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలనాగేశ్వరరావు,రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పువాళ్ళ మాట్లాడుతూ..... రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీకి కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని తెలిపారు. 2004లో కరీంనగర్లో శ్రీమతి సోనియా గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ఎన్ని అడ్డంకులు వచ్చిన 60 ఏళ్ల తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేయడం జరిగిందనీ గుర్తు చేశారు. 2022 డిసెంబర్లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ఇప్పుడు రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ పై తెలంగాణ కాంగ్రెస్



ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఎన్ని అవాంతరాలు వచ్చినా అన్నిటిని అధిగమించి 31 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసేందుకు నిర్ణయం తీసుకోవడం గొప్ప శుభ పరిమాణం అని తెలిపారు. దీంతో రైతుల కళ్ళల్లో వెలుగులు నింపడమే కాకుండా వ్యవసాయం అంటే దండగ కాదు పండగ అని కాంగ్రెస్ ప్రభుత్వం నిరూపిస్తుందని కొనియాడారు. అనంతరం నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావులు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పడిన అనాతికాలంలోనే ఇచ్చిన హామీలను నెరవేర్చే ఏకైక పార్టీ కాంగ్రెస్సే అని తెలంగాణలో మరో మారు రుజువైందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కుదుటపడకపోయినా రైతు కళ్ళల్లో ఆనందం నింపాలని ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీకి నడుం బిగించిందని తెలిపారు. పదేళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ విషయంలో రైతులకు అనేక మాయమాటలు చెప్పి మోసం చేసిందని రెండుసార్లు అధికారంలోకి వచ్చి విడతల వారీగా అసంపూర్తిగా రుణమాఫీ చేసి రైతులను నయవంచనకు గురిచేసిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడం హర్షించదగిన విషయమని అన్నారు. యావత్ తెలంగాణ రైతాంగం పక్షాన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు జిల్లా ఐ ఎన్ టి యు సి,మహిళా,యువజన, కిసాన్,ఎస్ సి సెల్,ఓబీసీ , మైనారిటీ సెల్ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, యడ్లపల్లి సంతోష్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, పుచ్చకాయల వీరభద్రం, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, రాష్ట్ర మైనారిటీ నాయకులు బిహెచ్.రబ్బాని, శెట్టి రంగారావు,జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు, గజ్జెల్లి వెంకన్న, బొమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ,కార్పొరేటర్లు దుద్దుకూరి వేంకటేశ్వర్లు, మాజి కార్పొరేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్,పల్లెబోయిన భారతి చంద్రం, ఆళ్ళ నిరీషాఅంజిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మూడుముంతలగంగరాజు యాదవ్ ,నగర ఓబీసీ, ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు బాణల లక్ష్మణ్, నరాల నరేష్, ఏం డి వై పాషా,ప్రతిభా రెడ్డి, కొత్తపల్లి పుష్ప, భవాని, శ్రీదేవి,రజీ, నూకారపు వేంకటేశ్వరరావు, బొజెడ్ల సత్యనారాయన,సురేష్, ఫజల్, అంజని కుమార్, బచ్చలకూర నాగరాజు, కొంటెముక్కల నాగేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## కాకతీయ ఆటో యూనియన్ బోర్డు ఆవిష్కరణ

-ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ...



**తరంగాలు ప్రతినిధి/హన్మకొండ**
హన్మకొండ పెట్రోల్ పంప్ వద్ద కాకతీయ ఆటో డ్రైవర్స్ యూనియన్ గౌరవ సలహాదారు చిర్ర రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సి పి నెం 1వద్ద కాకతీయ ఆటో డ్రైవర్స్ యూనియన్ బోర్డు ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పెరిగి పోతున్న జనాభా అవసరాలను తీర్చడంలో ఆటో కార్మికులు సమాజంలో కీలకమని అన్నారు.అను నిత్యం మీకు అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చిన వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, కాకతీయ ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు ఏం.డి. అంకుశావాలి,ఉపాధ్యక్షులు ఏం.డి. యాసీన్,ప్రధాన కార్యదర్శి ఏం.డి. అక్రం,కార్యదర్శి ఎం.డి. మిర్జా, కోశాధికారి ఏం.డి. ఇక్బాల్, సహాయకార్యదర్శి ఏం,డి,.యాకుబ్, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ మిర్జా అజీజుల్లా బేగ్,ఆటో యూనియన్ నాయకులు ముసుగుల దేవేందర్, రెడ్డి, రఘు,షఫీ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని సన్మానించిన బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు చందుపట్ల వెంకటేశ్వరరావు





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డికి యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు ఆదివారం రోజు కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డిని వారి గృహంలో సన్మానించి అభినందనలు తెలియజేసి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దర్శనం కోసం యాదగిరిగుట్టకు రండి అని ఆహ్వానించినారు . అనంతరం ఎంపీలు డాక్టర్ కె లక్ష్మణ్ , ఈటెల రాజేందర్ లను కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేముల అశోక్ , నరోత్తమరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ ఎంపీని మర్యాద పూర్వకంగా కలిసిన యాదాద్రి భువనగిరి టీజేయూ జిల్లా కమిటీ

-టీజేయూ జిల్లా అధ్యక్షుడు షానూర్ అధ్వర్యంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావును కలిసిన టీజేయూ సభ్యులు



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
హైదరాబాద్ లోని అమీర్ పేటలో ఆదిత్య పార్క్ హోటల్ లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ ద ప్రెస్ విత్ రఘునందన్ రావు అనే కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావుని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా జిల్లా కమిటి సభ్యులతో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా మొహమ్మద్ షానూర్ బాబా మాట్లాడుతూ రాష్ట్రంలోని జర్నలిస్ట్ సోదరులకు మీరూ అండగా ఉండాలని కోరారు . అక్రిడేషన్ కార్డ్ కి సంబంధం లేకుండా వర్కింగ్ జర్నలిస్టులకు కేంద్ర ప్రభుత్వం నుంచి పింఛన్ సౌకర్యం , ప్రతి హాస్పిటల్ లో జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు ఉచితంగా వైద్యం అందేలా హెల్త్ కార్డుల మంజూరుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో టీ జే యూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఖాజా పసియోద్దీన్ , టీ జే యూ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకన్న , టీ జే యూ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రషీద్ , టీ జే యూ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## జర్నలిస్టుల ఇండ్ల స్థలాల పంపిణీ ప్రక్రియ చేపట్టాలి

-టి.జే.యు మండల ప్రధాన కార్యదర్శి శ్రావణ్ డిమాండ్



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఆదివారం రోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆలేరు మండల ప్రధాన కార్యదర్శి గంగదారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులకు పేరుకు మాత్రమే ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చి పంపిణీకి నోచుకోకపోవడం చాలా బాధాకరం అన్నారు. ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య వెంటనే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయిస్తూ పంపిణికి శ్రీకారం చుట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కార్యవర్గ సభ్యులు చింతకింది కృష్ణ, జర్నలిస్టులు జహంగీర్ ఖాన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పాముకుంటలో ఇరు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం పాముకుంట గ్రామ మాజీ ఎంపిటిసి రంగా సాయిలు కుమారుని దశదినకర్మ లో పాల్గొని చిత్ర పటానికి నివాళులర్పించారు అనంతరం ఎస్.కె చాన్మియా మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్.

## పల్లెర్ల పాల సంఘం నూతన చైర్మన్ గా వస్థుప్పల మరియమ్మ ఎన్నిక



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల పాల సంఘ నూతన చైర్మన్ గా వస్థుప్పల మరియమ్మ ను ఏకగ్రీవముగా ఎన్నుకోవడం జరిగింది. నూతన డైరెక్టర్ లుగా సొలిపురం సువర్ణ,నాయిని రమలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమములో డైరెక్టర్ లు సోలిపురం అచ్చమ్మ,సోలిపురం అంజమ్మ,పెసరికాయల జయమ్మ, నాయిని పుష్ప,వంటిపేంటి అంజమ్మ,వంటిపెంటి లక్షమమ్మ, అంబోజు ఆండాలు,బొల్లెపల్లి మహేశ్వరి,మరియు వేతన కార్యదర్శి పాలగాని పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన దినోత్సవం,చాడ శ్రీధర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన బిజెపి నాయకులు




**తరంగాలు, ఆలేరు ఆర్శీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో బీజేపీ మండల పార్టీ కార్యాలయంలో ఆదివారం డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన దినోత్సవం సందర్భంగా వారి యొక్క చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.అలాగే షహీద్ చాడ శ్రీధర్ రెడ్డి 30 వర్ధంతిని స్మరించుకుంటూ వారి యొక్క చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజ్ కాశినాధ్ ,జిల్లా కిసాన్ మోర్చ కార్యదర్శి బండారు సత్యనారాయణ ,ఎస్సీ మోర్చ మండల ప్రధాన కార్యదర్శి మధు,బూత్ అధ్యక్షులు లోడి వెంకటయ్య,శెట్టిపల్లి కుమార్, సీనియర్ నాయకులు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## టీజేయూ జిల్లా అధ్యక్షుడిగా ఎకగ్రీవమైన షానూర్ ని అభినందించిన మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి




**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ తాజా మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీతా మహేందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్. జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నిక అయినందుకు షానూర్ కి మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత అభినందనలు తెలిపారు.

## గ్రామీణ ప్రాంతాల రోడ్లకు
# మరమ్మతులు చేపట్టా లేరా?

-గ్రామీణ ప్రాంతాల రోడ్లకు మరమ్మతులు చేపట్టా లేరా?







(1) ఫోటో రైటప్: కానుగంటి శ్రీశైలం ఆత్మకూరు(ఎం)



(2)ఫోటో రైటప్ : నాగం శేఖర్ రెడ్డి తిమ్మాపూరం.

**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోని రోడ్లకు మరమ్మతులు చేపట్టా లేరా? అంటున్న గ్రామీణ ప్రాంతాల్లోని నివాసం ఉంటున్న గ్రామస్తులు వ్యక్తంపరుస్తున్న వారి ఆవేదన. మండలంలోని గ్రామాలకు వెళ్ళే రహదారుల్లో గుంతలు ఏర్పడి కంకర మట్టి తేలింది ఈ రోడ్లపై ప్రయాణం చేయాలంటే భయంతో బయలుదేరుతున్నారు. యమలోకపు ప్రయాణానికి అనుకూలంగా ఉన్నట్లుగా బావిస్తున్న బాటసారులు. ఈ రోడ్లపై ప్రయాణిస్తున్న పాదచార ప్రయాణికులు,ద్విచక్ర, త్రిచక్ర,గూడ్స్ వాహనదారులు ఈ రోడ్లపై ప్రయాణం చేయాలంటే చాలా కష్టంగా ప్రయాణిస్తున్న మంటున్న గ్రామాల ప్రజలు. వర్షకాలం ప్రారంభమైనందున రోడ్లుపై ఉన్న గుంతలు వర్షానికి నీరు నిల్చున్న గుంతలు కనిపించే అవకాశం లేదు. వాహనదారులు ప్రయాణిస్తున్న సమయంలో ప్రమాదాలు జరిగిన సందర్భాలున్నాయి.ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు స్పందించి గ్రామ ప్రాంతాలకు చెందిన రోడ్లకు మరమ్మతులు చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడినవారు అవుతారని అంటున్న గ్రామ ప్రాంతాల ప్రజలు.

1)ఫోటో రైటప్: కానుగంటి శ్రీశైలం,ఆత్మకూరు(ఎం): ప్రభుత్వ అధికారులు వర్షాలు ప్రారంభమైనవి గుంతలు చిన్నవిగా ఉన్నప్పుడే పూడ్చటం చేయాలి. వర్షం నీరు నిల్చి గుంతలు పెద్దగా మారి ప్రయాణికులకు ప్రమాదాలు జరగకుండా చూసేందుకు అధికారులు ప్రయత్నం చేయాలని కోరుతున్నారు.

2)ఫోటో రైటప్ : నాగం శేఖర్ రెడ్డి, తిమ్మాపూరం: నిత్యం ఏన్నో అవసరాలకు మండల కేంద్రాలకు వస్తు వెలుతుంటారు ఈ గుంతలు పడిన రోడ్లపై ప్రయాణం చేస్తున్నప్పుడు ఏమి జరుగుతుందో అని భయపడుతు ప్రయాణిస్తున్నాం అన్నారు. వాహనాలు పడి ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. రోడ్లు మరమ్మతులు చేపట్టితే బాగుంటుంది

## ఆదర్శమూర్తి దశరథ ఘనంగా
# కోదాటి దశరధ విగ్రహవిష్కరణ

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి





**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** ఆదర్శమూర్తి దశరధ అని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కొనియాడారు ఆదివారం మండలంలోని గోగువారిగూడెం గ్రామం లో కోదాటి దశరధ మూడో వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ లో ఉద్యోగిగా పని చేసి రిటైర్మెంట్ తర్వాత ఆల్ పెన్షనర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా నాయకుడిగా సేవలు అందించిన దశరధ,తన తుది శ్వాస వరకు నమ్మిన ఎర్రజెండా కొరకు పని చేశారన్నారు. సొంత ఊరు గోగువారిగూడెం లో, ఉద్యోగిగా పనిచేసిన ఖమ్మం లో ప్రజలకు సేవలందిచారని కొనియాడారు. మూడో వర్ధంతి సందర్భంగా దశరధ కుటుంబ సభ్యులు తమ సొంత స్థలంలో విగ్రహాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా ఎనభై నాలుగు గజాల స్థలాన్ని గ్రామానికి అంకితం చేయడం అభినందించదగిన విషయమని పేర్కొన్నారు.ఆల్ పెన్షనర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చా రంగయ్య మాట్లాడుతూ సర్వీస్ లో ఉన్నప్పుడు ఇరిగేషన్ ఎంప్లాయీస్ యూనియన్ లో, రిటైర్మెంట్ తర్వాత ఆల్ పెన్షనర్స్ యూనియన్ లో పెన్షనర్స్ సమస్యలపై అలుపెరగని పోరాటం చేసారన్నారు. కుటుంబ సభ్యులు దశరధ విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమానికి దశరధ పెద్ద కుమారుడు కోదాటి గిరి అధ్యక్షత వహించగా,ఆల్ పెన్షనర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా నాయకులు కళ్యాణం నాగేశ్వరరావు, వాసిరెడ్డి వీరభద్రం, గోపీచంద్, వాసిరెడ్డి మల్లికార్జున రావు,జనార్ధనా స్వామి టీడీపీ రాష్ట్ర నాయకులు పారుపల్లి సురేష్,గోగువారిగూడెం గ్రామ నాయకులు ఐనంపూడి సాంభయ్య, సంక్రాంతి వెంకటేశ్వరరావు, బండ్ల మట్టయ్య, మైలపల్లి వెంకటేశ్వరరావు, ద్రోణాచారి, సంక్రాంతి లక్ష్మణరావు, కుటుంబ సభ్యులు కోదాటి కనకదుర్గ, శ్రీనివాస్ రావు, కొల్లు పద్మ, మాధవరావు, గ్రామ అఖిల పక్ష పార్టీ ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో
# బీసీలకు 42% రిజర్వేషన్ అమలుపర్చాలి

-పల్లగొర్ల మోదీరాందేవ్



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని బీసీ సంఘం ఆఫీసులో వివిధబీసీకుల,సంఘాలతో కలిసి సమావేశం నిర్వహించారు.బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన 42% రిజర్వేషన్లు ఇవ్వక పోతే రాష్ట్రంలో యుద్ధమేజరుగుద్దన్నారు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రాష్టంలో సమగ్ర కులగణన నిర్వహించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో తీర్మానం చేసి చేతులు దులుపుకోవాలని కాంగ్రెస్ పెద్దలు చూడటం అత్యంత దుర్మార్గం అన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కులగణన చేసి,స్థానిక సంస్థ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలకు వెళ్తే బీసీలు కాంగ్రెస్ కు తగిన బుద్ధిచెబుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.దేశ వ్యాప్తంగా కులగణన చేస్తామని రాహుల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలోచెప్పినందుకే కాంగ్రెస్ పార్టీకి 99 ఎంపీ సీట్లు దక్కిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.గతంలో బీసీలను మోసం చేసినందుకే దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారానికి దూరమైందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు.ఇప్పుడు కూడా మరోసారి బీసీలను మోసంచేయాలనిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూస్తున్నారని,అదే జరిగితే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో పుట్టగతులు లేకుండా పోతుందని అన్నారు.ఇప్పటికైనా అసెంబ్లీలో కులగణన బిల్లుప్రవేశపెట్టి, చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. కులగణనలో దేశానికి ఆదర్శంగా నిలిచిన బీహార్ రాష్ట్రాన్ని మోడల్ గా తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. అవసరమైతే కులగణన విధివిధానాల కోసం ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని అన్నారు.ఏది ఏమైనా కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచైనా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేసేలా బీసీలకు స్థానిక సంస్థ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు వచ్చేలా కుల సంఘాలన్నీ ఏకతాటి మీదిగా ఉండి పని చేయాలన్నారు.ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిశంకర్ ముదిరాజ్,మనీల్,గొలుసుల మధు,వెంకట్ గౌడ్,సురేష్,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఓ సి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే కుంభం



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామనికీ చెందిన ఎండి షబ్బీర్ కు సి ఎం ఆర్ ఎఫ్ నుండి ఎల్ ఓ సి 2,50,000 రెండు లక్షల యాభై వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంత రెడ్డి,సుక్క ముత్యాలు ఉప సర్పంచ్ (మాజీ)గ్రామ శాఖ జనరల్ సెక్రటరీ కోడితలకరుణాకర్,సేవధల్ యాదాద్రి భువనగిరి జిల్లా జనరల్ సెక్రటరీ కోప్పులబాలరాజు,పాల సంఘం అధ్యక్షుడు జెక్కిడినరసింహ రెడ్డి,కసరబోయిన లింగయ్య మాజి గుట్ట డైరెక్టర్,జకిడి రాంరెడ్డి,సామ రాం రెడ్డి,బసాని సాయిలు,జినుకల యాదయ్య,గోడెటి ఐలయ్య,కసిరబోయిన వేంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## జులై 7న పోచమ్మ తల్లికి తొలి బోనం సమర్పణ

**-కుమ్మరిసంఘం పట్టణ అధ్యక్షుడు తాడూరి అంజయ్య**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో బోనాల ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని పోచమ్మ తల్లి ఆలయంలో అమ్మవారికి జులై 7న తొలి బోనం సమర్పించడం జరుగుతుందని కుమ్మరి సంఘం పట్టణ అధ్యక్షుడు తాడూరి అంజయ్య తెలిపారు. జిల్లా కేంద్రంలో త్వరలో జరగనున్న బోనాల ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి తొలి బోనం సమర్పించే విషయంపై ఆదివారం కుమ్మరి సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం అధ్యక్షుడు అంజయ్య మాట్లాడుతూ సంఘ సభ్యులు చేసిన ఏకగ్రీవ తీర్మాణం మేరకు జులై 7న కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లికి తొలి బోనం సమర్పించడం జరుగుతుందన్నారు. అమ్మ వారికి కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో తొలి బోనం సమర్పించిన అనంతరం జులై14న ఉదయం 10 గంటలకు పట్టణంలో భక్తిశ్రద్ధలతో సామూహిక బోనాల ఉత్సవాలు జరుపుకోవడం జరుగుతుందన్నారు. ప్రశాంత వాతావరణంలో ఈ ఉత్సవాలు జరుపుకునేందుకు భువనగిరి పట్టణ ప్రజలు సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా అంజయ్య విజ్ఞప్తి చేశారు. బోనాల ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని పోచమ్మ తల్లి ఆలయాన్ని అన్ని రంగులతో సుందరంగా ముస్తాబు చేయడం జరుగుతుందన్నారు. ఆలయాన్ని సందర్శించే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అంజయ్య పేర్కొన్నారు. ఈ సమావేశంలో కుమ్మరి సంఘం ప్రధాన కార్యదర్శి తాడూరి కిష్టయ్య, ఉపాధ్యక్షులు తాడూరి గణేష్, చినగారి నర్సింహా, కార్యదర్శి తాడూరి బాల శంకర్, కోశాధికారి రాజ్ కుమార్, కుల పెద్దలు తాడూరి చంద్రయ్య, తాడూరి సత్యనారాయణ, దుబాయ్ కృష్ణ, తాడూరి నర్సింహా,తాడూరి మల్లేశం, పట్టణ నాయకులు తాడూరి బిక్షపతి, తాడూరి బాల స్వామి, సిహెచ్ వెంకటేశం, సిహెచ్ బాలసత్తి, మరికొండ జహంగీర్, చినగారి కృష్ణ, పోచయ్య, బాల మల్లయ్య, తాడూరి రమేష్, సిహెచ్ నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రభుత్వానికి మన్యం ప్రజలు రుణపడి ఉంటారు

**-పీఎం జన్‌మన్ పథకం కింద నిధులు మంజూరు...**
**- కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన...**
**-జాతీయ ఆదివాసి సంరక్షణ సమితి అధ్యక్షులు కారం సీతారామన్న దొర( ఢిల్లీ బాబు)...**




**తరంగాలు/అరకు**
అరకు పార్లమెంట్ పరిధిలో మన్యం రహదారుల అభివృద్ధికి పీఎం జన్‌మన్ పథకం కింద 36 కోట్లు నిధులు మంజూరు చేసినందుకు జాతీయ ఆదివాసి సంరక్షణ సమితి అధ్యక్షులు కారం సీతారామన్న దొర (ఢిల్లీ బాబు) ఎన్డీఏ ప్రభుత్వానికి కృతజ్ఞత తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం నిధులతో మూడు మండలాల్లో రూ.36 కోట్లతో 20 రహదారులను అభివృద్ధి చేయుటకు నిధులు మంజూరు చేయటంపై హర్షం వ్యక్తం చేశారు. అనంతగిరి మండలంలో 8రహదారులు, అరకులోయ మండలంలో 2రహదారులు, డుంబ్రిగుడ మండలంలో 10 రహదారులను తారు రోడ్లుగా అభివృద్ధి పరుస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు. మన్యం ప్రజల డోలీ మోతలు ఫుల్ స్టాప్ పడినట్టు అయిందన్నారు, ఆగస్టు నాటికి టెండర్లు ప్రక్రియను పూర్తి చేసి, పనులు ప్రారంభించాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులను కోరారు. అనంతగిరి మండలంలో గుమ్మకోట-గాలిపాడు మధ్య 8 కిలోమీటర్లు మేర రహదారి అభివృద్ధికి రూ.6.6 కోట్లు, ఎన్‌ఆర్‌పురం-గాదిలలోవ వరకు 8 కిలోమీటర్లకు రూ.7 కోట్లు, అరకులోయ మండలంలో బస్కీ రహదారిలో 11 కిలోమీటర్లు పూర్తి స్థాయి మరమ్మతులకు రూ.3.3 కోట్లు మంజూరు చేసినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వానికి మన్యం ప్రజలు రుణపడి ఉంటారన్నారు. వీటన్నింటికి అటవీ శాఖ అనుమతులు ఆలస్యం చేయకుండా తక్షణమే అనుమతులను ఇవ్వాలని ఎన్డీఏ ప్రభుత్వాన్ని కోరారు. మూడు మండలాల్లో పలు ప్రధాన రహదారుల మరమ్మతులకు మరిన్ని నిధులు మంజూరు చేయాలని కారం సీతారామన్న దొర (ఢిల్లీ బాబు) ఎన్డీఏ ప్రభుత్వాన్ని కోరారు.

## సరాయి సంతోష్ కి అభినందనలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో ఆదివారం రోజు ఇంటర్ నేషనల్ వైశ్యఫేడరేషన్ యాదాద్రి భువనగిరి అధ్యక్షులుగా ఎన్నికైన సరాయి సంతోష్ కి అభినందనలు తెలిపిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్.

## మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రి సందర్శించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బి ఎల్ ఆర్





**తరంగాలు /మిర్యాలగూడ ప్రతినిధి**
అధికారులతో కలసి ఆసుపత్రి పరిసరాలు పరిశీలించి పూర్తిగా శుభ్రపరచి హాస్పిటల్ కి వచ్చే పేసెంట్స్ కి వారి వెంట వచ్చే వలెటర్స్ విశ్రాంతి తీసుకునే విధంగా ఉండేలా చెట్లను, బల్లాలను ఏర్పాటు చేయాలని సూచించారు.. అలాగే పేసెంట్స్ కోసం తయారు చేసే బోజనాలను పరిశీలించారు ... అతిత్వరలో ఏరియా ఆసుపత్రి అంటే సొంత ఇల్లు ఎలా ఉంటుందో అంత శుభ్రంగా ఉండాలని అధికారులకు సూచించారు ... ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## వితంతువుల పట్ల వివక్షతను రూపుమాపాలి

**-వితంతువుల్లో మనోధైర్యం కల్పిస్తున్న బాలవికాస స్వచ్ఛంద సంస్థ ..**
**-కట్ర్యాలలో ఘనంగా వితంతు ఆదరణ దినోత్సవం..**







**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట**
సమాజంలో వితంతులపై చూపుతున్న వివక్షతను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని బాలవికాస ఏరియా కో ఆర్డినేటర్ పిట్టల రాణి కోరారు. ఆదివారం మండలంలోని కట్ర్యాల గ్రామంలో బాలవికాస సాంఘిక స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వితంతువుల ఆదరణ దినోత్సవం కార్యక్రమానికి ఏరియా కో ఆర్డినేటర్ పిట్టల రాణి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వితంతువులు భారీ ర్యాలీ చేపట్టి వితంతువులపై వివక్ష తగదని, వితంతువులను గౌరవించాలని నినాదాలు చేశారు. అనంతరం రాణి మాట్లాడుతూ భర్తను కోల్పోయి ఆవేదనలో వుండే వితంతువులను కొంతమంది చాందసవాదులు వివక్ష చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచం ఎంతో పురోగతి సాధించిన ఈ ఆధునిక కాలంలో ముఖ్యంగా శుభకార్యాల్లో వితంతువులను దూరం పెడుతున్నారని అన్నారు. వారిని అందరు మహిళ్లలాగే గౌరవం ఉండాలని వారి హక్కుల కోసం బాలవికాస పని చేస్తుందని అన్నారు. చిన్న వయసులో భర్త చనిపోయిన మహిళలను పునర్వివాహం చేసుకోవాలని, అందులో తప్పేమి లేదని ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. భర్త చనిపోయిన మహిళలు బొట్టు,గాజులు,పూలు తీసేయాల్సిన అవసరం లేదని,పూలు,గాజులు,బొట్టు అందించే కార్యక్రమాలు,ర్యాలీలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాలవికాస ప్రతినిధులు ఫాతిమా,అనురాధ,స్వాతి,మహిళలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## యోధుడు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి కార్యక్రమం



**తరంగాలు /సంగెం**
మండలంలోని నార్లవాయి గ్రామంలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిధాన్ దివాన్ కార్యక్రమంలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్ (ఛౌకీధార్) ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో 2 జెండాలు, 2 రాజ్యంగాలు ఉండకూడదని అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ విభజించు పాలించు అనే కాంగ్రెస్ కుహనా రాజకీయాలను వ్యతీరేకించిన జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యామ ప్రసాద్ ముఖర్జీ ప్రాణత్యాగ ఫలితమే ఇవాళ జమ్మూ కాశ్మీర్ కు స్వేచ్ఛ లభించింది ఆర్టీకల్ 370 రద్దుతో ఆయన కళ సాకారమైంది అన్నారు జమ్మూ కాశ్మీర్ కు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం సాగిన ఉద్యమంలో 1953మె11న ఆరేస్టు ఆయిన ముఖర్జీ జూన్ 23,1953 లో పోలీసుల కస్టడీలోనే ప్రాణత్యాగం చేశారు స్వాతంత్ర్యం వచ్చిన తోలి ధశలోనే భరతమాత ముద్దుబిడ్డను కోల్పోయిందని డాక్టర్ ముఖర్జీ మాత్రృమూర్తి జోగ్మయధేవి సంతాప సందేశంలో పేర్కొన్నారని అన్నారు ఈకార్యక్రమంలో పాల్గొన్న వారు భారతీయ జనతా పార్టీ సంగెం మండల ప్రధాన కార్యదర్శి భూక్యా వెంకన్న నార్లవాయి గ్రామ బూత్ కమిటీ సభ్యులు చిలపాక రాజు,నాతి అనిల్ బూర రాజవీరు,ఆకుల అనిల్ మొలుగూరి వేణు మొగిలి పాల్గొన్నారు

## భాజపా ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బోళ్ళ సుదర్శన్ ఆధ్వర్యంలో ఆదివారం ఏక్ దేశ్ మే దో నిశాన్, దో ప్రధాన్,దో విధాన్ నహీ చలేగా అంటూ సమైక్య భారతం కోసం ప్రాణాలనుతృణప్రాయంగా త్యజించిన భారతమాత ముద్దుబిడ్డ,జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో-కన్వీనర్ రాచకొండ కృష్ణ,దంతూరి సత్తయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చు శ్రీనివాస్,బీజేపీ మండల కార్యదర్శి మందుల నాగరాజు, పిట్టల రాజు,బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ బుంగమట్ల మహేష్, బీజేవైఎంమండల అధ్యక్షులు మందాడి రంజిత్ రెడ్డి,బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు అమనగంటి శివ, కీర్తి వెంకటేశం,రేగు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**తరంగాలు /సంగెం**

తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల లోపు రుణమాఫీ ఒకే విడతలో చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం ప్రకటించడంతో మండలంలోని కాపుల కనపర్తి కాంగ్రెస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షుడు సదిరం చంద్రమౌళి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను మాట తప్పకుండా నెరవేర్చినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ రుణమాఫీ వల్ల రాష్ట్రంలో 47 లక్షలకు పైగా మంది రైతులకు లబ్ధి చేకూరి అవకాశం ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సదిరం సారంగం, మాజీ వార్డ్ మెంబర్లు , తోటకూరి శ్రీనివాస్,పల్లె రాజు,టి రమణయ్య, సదిరం చేరాలు, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు టి లింగమూర్తి, సదరం సమ్మయ్య, సదిరం రామారావు, టి బిక్షపతి, సదిరం సంజీవ, మహారాజు రాజు, సదరం సుమన్, సదరం శీను,ముఖ్య కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**తరంగాలు :సంగెం.**

మండలం తీగరాజుపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల 2010-2011, పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆదివారం ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా సరస్వతి చిత్రపటం వద్ద జ్యోతిప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాలలో వారికీ విద్య నేర్పిన గురువులను శాలువాలతో సత్కరించి మెమొంటలు అందజేశారు,ఈ పాఠశాలలో చదువుకునే రోజులలో గడిపిన తీపి, చేదు జ్ఞాపకాలను గుర్తు చేసుకుని, ఒకరు ఒకరు ఆప్యాయతగా పలకరించుకుంటూ చాలా సంతోషంగా గడిపారు. బాల్య మిత్రులతో కలిసి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకుని అందరు కలిసి భోజనాలు చేసి సంతోషంగా గడిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు కర్ణాకర్ శివప్రసాద్ రంగారావు సుదర్శన్ పురుషోత్తం లక్ష్మణ్ వేణుకుమార్ విజయలక్ష్మి గోపిలాల్ పూర్వ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సోమిడి గ్రామదేవత బొడ్రాయి 10వవార్షికోత్సవ వేడుకలలో పాల్గొన్న కార్పొరేటర్



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

ఆదివారం కాజీపేట పట్టణం, 62వ డివిజన్ సోమిడీలో బొడ్రాయి గ్రామ దేవత 10వ వార్షికోత్సవం సందర్భంగా గ్రామదేవతను దర్శనం చేసుకుని బోనం సమర్పించి జక్కుల దంపతులు రమరవీందర్ యాదవ్ 62వ డివిజన్ కార్పొరేటర్ అనంతరం ఈ సందర్భంగా కార్పొరేటర్ జక్కుల మాట్లాడుతూ ముందుగా కాజీపేట పట్టణ ప్రజలకు, 62వ డివిజన్ సోమిడీ ప్రజలకు గ్రామ దేవత బొడ్రాయి 10వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి గ్రామ దేవతలను వేడుకుంటూ కాజీపేట పట్టణ ప్రజలు, 62వ డివిజన్ ప్రజలు అనేక రంగాల్లో అభివృద్ధి చెందాలని అలాగే ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, ఉండాలని మనస్ఫూర్తి గ్రామ దేవతను వేడుకున్నారు.... ఈ కార్యక్రమంలో సుంచు చంద్రయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ మెరుగు రాజయ్యయాదవ్, జక్కుల మల్లేష్,బొలికొండ వెంకటేష్,రాజు,పాలడుగుల కిషన్, సుంచు అశోక్, పెసరుబిరాజేష్, పాలడుగుల శివ, కుమార్, అనిల్, జక్కుల నరసింహారాజు, మల్లేష్, బొందియాల్ రవి, అర్చకులు, భక్తులు, స్థానికులు, పాల్గొన్నారు.

# రామన్నగూడెం కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం





**తరంగాలు న్యూస్ నర్సింహులపేట**

శుక్రవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో రైతులకు ఒకేసారి రెండు లక్షల రూపాయల రుణమాఫీ అమలుపై నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయమని, రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాటుపడుతున్నాడని రామన్న గూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు ఎండీ. మహబూబ్ ఖాన్ అన్నారు. ఆదివారం డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటనికి గ్రామములో రైతులతో కలిసి పాలబిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట ఇస్తే నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ అని చెప్పారు. తెలంగాణ ఇస్తానన్న హామీని ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ నిలబెట్టుకున్నారని గుర్తు చేశారు. 2022 మే 6న వరంగల్ రైతు డిక్లరేషన్లో.. రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని రాహుల్ హామీ ఇచ్చారు. వారి మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ కి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. రైతు రుణమాఫీ కోసం రూ.31 వేల కోట్లు అవసరమని అయినప్పటికీ ప్రత్యేకంగా సబ్ కమిటీ ఏర్పాటు చేసి ఆగస్టు 15 నుంచి పూర్తిస్థాయిలో రెండు లక్షల రుణమాఫీ చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. 2006లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సందర్భంలో 13వేల కోట్లతో రైతులకు రుణమాఫీ చేసిన ఘనతను గుర్తు చేశారు.పదేళ్లలో కేసీఆర్ చేసిన రుణమాఫీ కేవలం రూ.28 వేల కోట్లు అని తెలిపారు. అధికారంలోకి వచ్చిన 8 నెలల్లోనే తాము రుణమాఫీ చేశామన్నారు. పారదర్శకంగా రైతుబంధు పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. రైతు భరోసా కోసం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రైతు భరోసా ఇస్తామన్నారు. ప్రధానంగా నల్లమల్ల అటవీ ప్రాంతంలో పోడు భూములను సాగు చేసుకుంటున్నా రైతులందరికీ త్వరలోనే పట్టా పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు గుండగాని వెంకన్న, తోకల వెంకట్ రెడ్డి, కొండ్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అబ్బోరి చంద్రారెడ్డి, మహమ్మద్ జానీ, దేశపాక రవి , పోటీల మల్లయ్య, దేశపాక వీరన్న మేక రమేష్ చుక్క ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ ఘనంగా సన్మానం

**-ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ మంత్రివర్యులు సీతక్క**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

హనుమకొండ జిల్లా పరిషత్ లో పోరికి బలరాం నాయక్ ఆత్మీయ సన్మాన కార్యక్రమం యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి లోక్ నాయక్ అధ్యక్షతన ఘనంగా జరిగింది.ముఖ్య అతిధులు గా హాజరైన తెలంగాణ మంత్రివర్యులు సీతక్క మాట్లాడుతూ కష్టపడితే తప్పక విజయం ఆలస్యమైనా సరే ఏదో ఒక రోజు మన దరికి చేరుతుందని, బలరాం నాయక్ లాంటి నిస్వార్థమైన వ్యక్తిని ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తుందని తెలిపారు. సన్మాన అవార్డు గ్రహీత పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ నా గెలుపు కోసం పని చేసిన ఈ నిర్వహణ బాధ్యులు ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటానని,లోక్ నాయక్ టీమ్ సభ్యులు ఏఐసీసీ ఆదేశాలతో డిల్లి ఎన్నికల్లో కూడా ప్రచార బాధ్యతను తీసుకున్నారని అభినందిస్తూ, భవిష్యత్ లో తప్పకుండా నామినేటెడ్ పదవుల్లో,అభివృద్ధి విషయాల్లో కాపాడుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో విద్యార్థుల పాత్ర చాలా గొప్పదని,ఒక విజయం సాధించాలంటే ఓపికతో ప్రణాళికబద్ధంగా పనిచేసే విధానం గురించి వివరించారు.వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బలరాం నాయక్ గెలుపు ముందే కన్ఫామ్ అయిందని,పార్టీ పెద్దలు అసెంబ్లీ ఎన్నికలతో పాటే బలరాం నాయక్ మానుకోట పార్లమెంటు అభ్యర్థి అని నిర్ణయించుకున్నారని,ఎవరు ఎప్పుడు కలిసినా బలరాం నాయక్ ఆప్యాయంగా దగ్గరికి వచ్చి మాట్లాడతారని,అతనికి ఎవరు శత్రువులు ఉండరని కొనియాడారు. మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ ప్రజలు ఎప్పుడు మంచినే కోరుకుంటారని సమస్యలు ఉన్నప్పుడు ఉద్యమాలు ఉద్భవిస్తూనే ఉంటాయని, తెలంగాణ ప్రజల మార్పు నిర్ణయంతో ప్రజా పాలన కోరుకున్నారు కాబట్టే ఈరోజు మేము ప్రతినిధులుగా మీకు సేవ చేస్తున్నామని,బలరాం నాయక్ లాంటి అభివృద్ధిని కోరుకునే నాయకుడు ఈ ప్రాంతాలకు ఉండడం మన అదృష్టం అని చెప్పి కొనియాడారు.సభ అధ్యక్షులు తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి వినోద్ లోక్ నాయక్ మాట్లాడుతూ బలరాం నాయక్ లాంటి ఉన్నత వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి కోసం పని చేయటం చాలా సంతోషంగా వుందని,ఈ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జి పనిచేయటం చాలా బాధ్యతగా వుందని తెలిపారు.డిల్లీలో ఇండియా కూటమికి మద్దతుగా ఏఐసీసీ ఆదేశాల మేరకు పనిచేయటం పార్టీ పట్ల నిబద్ధత తూ చాటే విధంగా వచ్చిన మంచి అవకాశం అని రానున్న రోజుల్లో కష్టపడ్డ వారికి ఉన్నత పదవులు వచ్చేలా అవకాశాలు ఇవ్వాలని ప్రాధేయపడ్డాడు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ బాధ్యులు తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి వినోద్ లోక్ నాయక్ తో పాటు,ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బానోత్ సునీల్ నాయక్, బి.తిరుపతి నాయక్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మాలోత్ వెంకట్, నాయక్ భూక్య రమేష్ నాయక్, నాగరాజు నాయక్, రవి రాథోడ్, కరుణాకర్ నాయక్ లతోపాటు గౌరవ అతిథులు,ఆహ్వానితులు కాకతీయ యూనివర్సిటీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బానోత్ సురేష్ లాల్, ప్రొఫెసర్ వీరన్న నాయక్, ప్రొఫెసర్ హనుమంతు నాయక్, జిల్లా పరిషత్ మాజీ సీఈవో భూక్య భీమా నాయక్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాదా,డాక్టర్ దీపా జ్యోతి,డాక్టర్ రమేష్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత పులి అనిల్ కుమార్, మానవ హక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు బాదావత్ రాజు, పోరిక ఈశ్వర్ సింగ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ వరంగల్ జిల్లా చైర్మన్ గుగులోతు రవీందర్ నాయక్, బాదావత్ బాలాజీ నాయక్, పోరిక ఉదయ్,పోరిక విజయ్ కుమార్, పూజారి జై సింగ్ నాయక్, సజ్జన్ నాయక్, మూడు రమేష్ నాయక్, రాయపురం సాంబయ్య, కేయూ జేఏసీ నేత యాకుబ్ రెడ్డి, నిట్ ప్రొఫెసర్ ఆనంద్ కిషోర్, అశ్విన్ రాథోడ్, అనిల్ నాయక్,పూల్ సింగ్,లాల్ సింగ్,లావుద్య రాజు, కోకా నాయక్, మాంగనియా నాయక్, లావుడియా శ్రీను, రమేష్ నాయక్, బోడ కిషన్, ఆలోజి, చిట్టి బాబు నాయక్, రవీందర్ నాయక్,విజయ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# బాధితుడికి అండగా ఎన్నారై చాడ వినయ్ కుమార్ రెడ్డి

**-వింత వ్యాధితో బాధపడుతున్న మహేష్ కు ఆర్థిక సహాయం అందజేత...**



**తరంగాలు ప్రతినిధి/ జఫర్గడ్**

మండల కేంద్రంలోని తిమ్మంపేట గ్రామంలో గత కొంతకాలంగా కుంభోజు మాధవన్ కొడుకు కుంభోజు మహేష్ రెండు సంవత్సరాల అబ్బాయి, దీర్ఘకాలిక గౌచర్ -1 అనే, వ్యాధితో బాధపడుతున్న విషయం మిత్రుల ద్వారా, సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకొని వెంటనే స్పందించి తెలంగాణ రాష్ట్ర నుండి వెళ్లి, అమెరికాలో స్థిరపడిన మాట మార్కెటింగ్ వాలంటీర్ ఆధ్వర్యంలో మిన్నెసోటా ఏరియా తెలంగాణ అసోసియేషన్ మాట వారితో మాట్లాడి,ఈ వ్యాధి చాలా అరుదైన వ్యాధి అని చాలా ఖర్చుతో కూడుకున్నదని నిరుపేద కుటుంబానికి చెందిన అబ్బాయికి ఆర్థిక సాయం అందించాలని తలంచి మాట ప్రెసిడెంట్ అనూష కాదర్ల సమక్షంలో కుంబోజు మహేష్ కి వ్యాధి చికిత్స కొరకు, ఖర్చుల అవసరాల నిమిత్తం 1లక్ష రూపాయలను పంపించడం జరిగింది.ఈ సందర్భంగా స్థానిక జడ్పిటిసి ఇల్లందుల బేబీ శ్రీనివాస్ , గ్రామస్తులు మాట్లాడుతూ,తన ఊరుపై మక్కువను చూపి, నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందించేందుకు కృషిచేసిన, తిమ్మ పేట గ్రామానికి చెందిన ఎన్నారై చాడ వినయ్ రెడ్డి , మాట అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించిన మిన్నెసోటా ఏరియా తెలంగాణ అసోసియేషన్ వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియచేసారు. ఈ కార్యక్రమ్మంలో చాడ రాంరెడ్డి , గర్లపాటి రాగోతం రెడ్డి , చాడ వీణ మాజీ సర్పంచ్ మలేశ్, కుంభోజు శ్రీనివాస్ ,తాళపల్లిసత్యనారాయణ , మేకల వేంకటేశ్వర్లు, తాళ్లపల్లి సదానందం,తాళపల్లి నిలకంఠం పాల్గొన్నారు.మరికొందరు దాతలు ఆదుకోని చిన్నారి జీవితాన్ని కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# చెట్టు పై నుంచి పడి వ్యక్తి మృతి



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

చెట్టు పై నుంచి పడి వ్యక్తి మృతి చెందిన ఘటన వలిగొండ మండలంలోని ఏదుళ్ళగూడెం గ్రామంలోచోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన పూర్తి వివరాల ప్రకారం వలిగొండ మండలం ఎదుల్లగూడెం గ్రామానికి చెందిన కోలన్ మోహన్ రెడ్డి (42) టెకుల సోమారం రెవెన్యూ పరిధిలోని బత్తాయి తోటలో అల్లనేరేడు పండ్లు కోయయడానికి చెట్టు ఎక్కగా చెట్టుకొమ్మ విరిగి కింద పడడంతో ముక్కుకు బలమైన గాయం కావడం వల్ల అక్కడికక్కడే మృతి చెందాడు.అక్కడే తోటలో పనిచేస్తున్న సందెల మనెమ్మ వెళ్లి చూసి సమాచారం అందించగా ఘటనాస్థలికి వెళ్లి చూడగా అప్పటికే మృతి చెందాడు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తుజరుపుతున్నామని వలిగొండ ఎస్సై మహేందర్ లాల్ తెలిపారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

**-కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గుగులోతు కిషన్ నాయక్**

**తరంగాలు/ నర్సంపేట**

ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీకి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కేబినెట్ ఆమోదం తెలిపిందని,రైతుల కళ్ళల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గుగులోతు కిషన్ నాయక్ అన్నారు. ఎన్నికల హామీల్లో ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయం అందరికీ తెలిసిందేనని అన్నారు. ముఖ్యంగా రైతులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న రుణమాఫీ కి సంబంధించి కేబినెట్ ఆమోదం తెలిపిందని త్వరలోనే రైతులకు శుభవార్త ముఖ్యమంత్రి అందించనున్నారని గుగులోతు కిషన్




నాయక్ తెలిపారు. శుక్రవారం జరిగిన కేబినెట్ సమావేశంలో రుణమాఫీ పై సీఎం కీలక నిర్ణయం తీసుకున్నారని,2023 డిసెంబర్ 9 కి ముందు తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని మంత్రివర్గం తీర్మానించడం సంతోషకరమైన విషయమని అయన అన్నారు. రైతు రుణ మాఫీ కొరకు సుమారు 40,000 కోట్లు అవసరమవు తాయని అంచనా వేస్తున్నారని ఆయన తెలిపారు. వీటితోపాటు గతంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను కూడా అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని,రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆయన అన్నారు. రైతు కంట నీరు పెట్టకుండా వారి వ్యవసాయానికి కావలసిన రుణాలను మళ్ళీ బ్యాంకులో నుండి తీసుకొని తమ పంటలను సంతోషంగా రైతులు వేసుకోవచ్చు అని ఆయన తెలిపారు. రైతు రుణమాఫీ విషయంలో ఇంత మంచి నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రికి,నర్సంపేట నియోజకవర్గ ఖానాపురం మండల ప్రజల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నానని గుగులోతు కిషన్ నాయక్ అన్నారు.

# విద్యార్థులకు నష్టం కలిగిస్తున్న సాధన్ స్కూల్ యాజమాన్యం

**-స్కూల్ లో చదివే విద్యార్థులకు రేడియేషన్ సమస్యలు రావడం జరుగుతుంది**

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని కోర్టు వెనుక భాగంలో సాధన పాఠశాల బిల్డింగ్ పైన సెల్ ఫోన్ టవర్ ను బిగించడం జరిగింది. ఇలానే గతం లోను పాట శాలలో టవర్ ఏర్పాటు చేస్తే స్థానికులు మరియు,సాధన హై స్కూల్ లో చదివే విద్యార్థుల తల్లిదండ్రులు అప్పటి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా వెంటనే చర్యలు తీసుకొని టవర్



యొక్క కనెక్షన్ ను తొలగించడం జరిగింది. ఇప్పుడు మళ్ళీ వేసవి సెలవుల్లో రాత్రి పూట అక్రమంగా మళ్ళీ టవర్ కు కనెక్షన్ ఇవ్వడం జరిగింది. గతంలో సాధన పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సెల్ ఫోన్ రేడియేషన్ వల్ల అనర్థాలు జరుగతున్నాయని గుర్తించి. వెంటనే ఆ పాఠశాల నుండి తీసివేసి మరో పాటశాలలో అడ్మిషన్ చేయడం జరిగింది. రేడియేషన్ ఇతర సమస్యలకు కారణం అవుతున్న టవర్ ను సాధన స్కూల్ బిల్డింగ్ పై నుండి వెంటనే తొలగించాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులు స్థానికులు కోరుతున్నారు. సోమవారం రోజు జిల్లా కలెక్టర్ కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయనున్నట్లు బస్తీ వాసులు తెలిపారు.

# రాష్ట్ర కమిటికి ఎన్నికయిన జర్నలిస్టులకు సన్మానం



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

టియూడబ్ల్యూజే (ఐజేయు) తెలంగాణ రాష్ట్ర కమిటీలో చోటు సంపాదించుకున్న జర్నలిస్టులకు ఆదివారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సియాసత్ పత్రిక సీనియర్ పాత్రికేయులు ఇస్మాయిల్ జబి ఆధ్వర్యంలో ఉర్సు దర్గా మాషుకే రబ్బాని పీఠాధిపతి ఉబేద్ బాబా ముఖ్యఅతిథిగా హాజరై రాష్ట్ర కమిటీలో ఎన్నికయిన వారిని సన్మానం చేశారు. సంఘం రాష్ట్ర 3వ మహాసభలు ఇటీవల ఖమ్మంలో నిర్వహించారు. ఈ మహాసభలో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గాడిపెల్లి మధు, ఈసీ మెంబర్లు పెండెం వేణుమాధవ్, కంకణాల సంతోష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిని పూలమాల శాలువాతో బాబా సత్కరించారు.ఈ కార్యక్రమానికి హాజరైన వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్యను ఉబేద్ బాబా తన నివాసంలో జరిగిన కార్యక్రమంలో సన్మానించారు. అనంతరం ఉబేద్ బాబాను రాష్ట్ర కమిటీ, ప్రెస్ క్లబ్ బాద్యులు,యూనియన్ నాయకులు సత్కరించారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే నేషనల్ కౌన్సిల్ మెంబర్ సంగోజు రవి, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గాప్రసాద్, వరంగల్ ప్రెస్ క్లబ్ ఈసీ మెంబర్ నయీమ్, పెరుమాండ్ల మధు,సాజిద్, ఎండీ.అమీర్, హుస్సేన్ పాషా, అమీర్, అక్రం, కలికోట శ్రీధర్, నయీం పాల్గొన్నారు.

# జిల్లా మున్నూరు కాపు సంఘ భవనానికి రూ.50 లక్షల నిధులతో శంఖుస్థాపన

**- జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత**

**జగిత్యాల ప్రతినిధి, పృథ్వి న్యూస్ :**

జగిత్యాల రూరల్ మండలం తిప్పన్నపేట్ గ్రామ శివారులో నిర్మించనున్న జిల్లా మున్నూరు కాపు సంఘం భవన నిర్మాణానికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత ఆదివారం శంఖు స్థాపన చేశారు. జడ్పీ నుండి డిఎంఎఫ్.టి నిధుల ద్వారా రూ.50 లక్షలు జిల్లా మున్నూరు కాపు సంఘం భవన నిర్మాణానికి కేటాయించడం పట్ల జిల్లా మున్నూరు కాపులు అంతా జడ్పీ చైర్ పర్సన్ ను ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత మాట్లాడుతూ ఒక రైతు బిడ్డగా, ఒక మున్నూరు కాపు కులస్తురాలుగా నేను మన కుల సంఘం బలోపేతానికి ఎల్లవేళలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గత స్థానిక సంస్థల ఎన్నికలలో రాజకీయాల కతీతంగా నన్ను జగిత్యాల నుండి జడ్పీటిసి గా గెలిపించి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గా నియమించడానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను అని పేర్కొన్నారు. జిల్లా అధిక జనాభా



కలిగి ఉన్న మనకు వచ్చిన అవకాశంతో జిల్లా వ్యాప్తంగా కుల మతాలకు అతీతంగా సేవలు అందించామని తెలిపారు. జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం భవన నిర్మాణం, కళ్యాణ మండపం నిర్మాణం పూర్తి అయ్యేంత వరకు కలిసి కట్టుగా అందరం కృషి చేద్దామని ఆమె పిలుపు నిచ్చారు. సభాధ్యక్షులు జిల్లా అధ్యక్షులు ఒడ్నాల రాజ శేఖర్ మాట్లాడుతూ కుల సంఘం ఏర్పాటుకు, కళ్యాణ మండపం, భవన నిర్మాణం లకు కులాల కతీతంగా కూడా ఆర్థిక సహాయం అందజేసిన వారి వివరాలు ప్రకటించారు. వారందరికీ జిల్లా సంఘం పక్షాన ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా కులస్తులంతా సహకరిస్తే మరింత కులాభివృద్ధికి, సంఘాల బలోపేతానికి గ్రామాల వారీగా, మండలాల వారీగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్ రమణ, దావ సురేష్, రాచకొండ శ్రీరాములు, గోవిందుల రాజన్న, హరి అశోక్ కుమార్, పుప్పాల అశోక్, సౌల్ల భీమన్న. సంఘి శేఖర్, సంగి నర్సయ్య, చుక్క గంగారెడ్డి, పడాల జలపతి, రాజిరెడ్డి, బండారి విజయ్, కొలగాని మధు సుదన్, వజ్రక్క, చీటి లక్ష్మి నారాయణ, అయ్యేరీ సుధాకర్, లైషెట్టి నారాయణ, దావా శేఖర్, అత్తినేని గంగారెడ్డి, లైశెట్ట్ వెంకట్, జంగిలి చంద్రమౌళి, పల్లికొండ మహేష్, తేలు రాజు, నత్తి రాజ్ కుమార్, కోల శ్రీనివాస్, గాండ్ల స్వామి, ఆరే మల్లేష్, పోచంపేట్ నరేష్, చిట్ల అంజన్న, మహిపాల్ తదితరులతో పాటు జిల్లా లోని వివిధ ప్రాంతాలకు చెందిన మున్నూరు కాపులు హాజరయ్యారు.

# కూరెళ్ళ జిపఉపాలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**తరంగాలు ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామంలో 2006-2007పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో భాగంగా 18 సంవత్సరాల తర్వాత ఆత్మీయ స్నేహంతో అనుబంధ మిత్రులతో గడిచిపోయిన జ్ఞాపకాలను నెమరు వేసుకోవడానికి ఇప్పటికి మన బాల్య స్నేహితులమే అనే గొప్ప నమ్మకం తోటి పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం కూరెల్ల గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మాకు చదువు చెప్పిన టీచర్లు శ్రీను, వేణు , చారి , మల్లేష్ మరియు మా స్నేహితులందరం కలిసి అద్భుతమైన కార్యక్రమాన్ని నిర్వహించుకొని ఆదివారం రోజు కార్యక్రమాన్ని విజయవంతం చేసుకున్నాం. కావున మా కార్యక్రమం ఇతరులకు కూడా ఆదర్శ స్ఫూర్తి కావాలని కోరుతూ భవిష్యత్తులో ఇటువంటి కార్యక్రమాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకునే అవకాశం మాకు రావాలని కోరుకుంటూ ప్రతి ఒక్క రికీ కూడా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూన్నాము.

# బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ గా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

**తరంగాలు:హైదారాబాద్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ గా పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు నియమించారు.ఆయన ఇటీవలే పార్టీ అధ్యక్షులు కేసీఆర్ ఆశీస్సులతో రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైన విజయం తెలిసిందే.బీసీ వర్గానికి చెందిన ఎంపీ రవిచంద్రను పార్లమెంటరీ పార్టీ ఉప నేతగా నియమించడం పట్ల బీఆర్ఎస్ శ్రేణులు,బీసీలతో పాటు అన్ని వర్గాల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దీరాజు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.





# అందాలతో కాకరేపుతున్న దివ్య భారతి కుర్రాళ్లు చూసి తట్టుకోగలరా..




దివ్య భారతి నటిగా తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది. ఒక్క సినిమాతో యువతలో పిచ్చ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించిందిబోల్డ్ సీన్స్‌లో రెచ్చిపోవడమే కాదు.. లిప్ లాక్ సీన్స్‌లోనూ నటించి అందరికీ షాక్ ఇచ్చింది. అయితేనేం ఆమె ఫస్ట్ సినిమా రిలీజ్ తర్వాత కుర్రాళ్లందరూ కూడా.. ఇలాంటి లవరే మాకు ఉండాలని కోరుకునేలా తన పాత్రలో జీవించింది ఈ భామ దివ్యభారతి.బ్యాచిలర్ సినిమాలో నటించింది. తమిళంలో జీవీ ప్రకాష్ నటించిన బ్యాచిలర్ సినిమాతో కోలీవుడ్ ఇండస్ట్రీలోకి ఈ బ్యూటీకి మంచి క్రేజ్ వచ్చింది. ఫాలోయింగ్ ఎక్కువే ఉంటుంది.ఆ తర్వాత తమిళంలో అనేక చిత్రాల్లో నటించి మెప్పించింది. ఈ బ్యూటీ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్?గా ఉంటూ ఫోటోస్ షేర్ చేస్తుంది. 2022లో షీ బ్యూటీ అవార్డ్ వేడుకలో సెన్సేషనల్ స్టార్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్ అందుకుంది. అలాగే బిహైండ్‌వుడ్స్ గోల్డ్ మెడల్స్ అవార్డ్స్ అందుకుంది. ఇంకా ఎన్నో అవార్డ్స్ అందుకున్న దివ్యభారతి.్పుడు విజయ్ సేతుపతి హీరోగా నటించిన మహారాజా సినిమాలో మెయిన్ లీడ్ పోషించింది. జబర్దస్త్ ఫేమ్ సుడిగాలి సుధీర్ సరసన (గ్రేటెస్ట్ ఆఫ్ అల్ టైం) అనే చిత్రంలో నటిస్తుంది.

# మూవీ లవర్స్ గెట్ రెడీ..

## మరో భాషలో వెంకటేశ్ సైంధవ్




టాలీవుడ్ హీరో వెంకటేశ్ టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం సైంధవ్ .వెంకటేశ్ 75వ సినిమాగా యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో వచ్చిన ఈ మూవీకి శైలేష్ కొలను దర్శకత్వం వహించాడు. ఈ ఏడాది జనవరి 13న సంక్రాంతి కానుకగా థియేటర్లలో తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైంది. అయిత భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ మూవీ వెంకీ అభిమానులను నిరాశపర్చింది. బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో టాక్ తెచ్చుకోలేకపోయింది. మరోవైపు డిజిటల్ ప్లాట్‌ఫాంలో కూడా పలు దక్షిణాది భాషల్లో స్ట్రీమింగ్ అవుతుండగా.. సేమ్ సీన్ రిపీట్ అవుతుంది. ఇక తాజాగా మరో భాషలో కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు రెడీ అవుతున్నాడు సైంధవ. పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం జియో సినిమాలో ఇంగ్లీష్ సబ్‌టైటిల్స్‌తో అందుబాటులో ఉంది సైంధవ్. అంతేకాదు సైంధవ్ హిందీ వెర్షన్ కలర్స్ సినీప్లెక్స్ ఛానల్‌లో ఇవాళ రాత్రి 8 గంటలకు ప్రసారం కానుంది. మరి ఉత్తరాది ప్రేక్షకులు సైంధవ్‌ను ఎలా రిసీవ్ చేసుకుంటారనేది చూడాల్సి ఉంది చంద్రప్రస్థ ఫిక్షనల్ పోర్ట్ ఏరియా బ్యాక్‌డ్రాప్ మిషన్ నేపథ్యంలో సాగే ఈ చిత్రంలో జెర్సీ ఫేం శ్రద్ధా శ్రీనాథ్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించింది. బాలీవుడ్ యాక్టర్ నవాజుద్దీన్ సిద్దిఖీ, ఆర్య, రుహానీ శర్మ, ఆండ్రియా జెర్మియా కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమాలో శ్రద్ధా శ్రీనాథ్ మనోజ్ఞగా, రుహానీ శర్మ డాక్టర్‌గా, నవాజుద్దీన్ సిద్దిఖీ వికాస్ మాలిక్ పాత్రలో, కోలీవుడ్ యాక్టర్ ఆర్య మానస్ పాత్రలో కనిపించారు. ఈ చిత్రాన్ని నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి తెరకెక్కించగా.. సంతోష్ నారాయణన్ సంగీతం అందించాడు.



# ట్రెడిషనల్ వేర్‌లో తళుక్కుమన్న కాజల్..

తెలుగు సినిమా ప్రేక్షకులకు కాజల్ అగర్వాల్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. సినిమా ఇండస్ట్రీలో అతి సుదీర్ఘ కాలం పాటు కెరీర్ కొనసాగిస్తోన్న హీరోయిన్లలో ఈ అందా తార కూడా ఒకరు. పెళ్లైన తర్వాత కొద్దిగా గ్యాప్ తీసుకున్న చందమామా సెకెండ్ ఇన్నింగ్స్ లోనూ జోరు చూపిస్తోంది. ఇటీవలే సత్య భామ సినిమాతో మన ముందుకు వచ్చింది కాజల్. ఇందులో పోలీసాఫీసర్ గా కాజల్ నటన విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఇక త్వరలోనే కమల్ హాసన్ తో కలిసి ఇండియన్ 2 సినిమాతో మన ముందుకు రానుంది. దీంతో పాటు పలు క్రేజీ సినిమాలు కాజల్ చేతిలో ఉన్నాయి. కాగా సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది కాజల్. తన లేటెస్ట్ గ్లామరస్ అండ్ ఫ్యాషనబుల్ ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేస్తుంటుంది అలా ఇన్ స్టా గ్రామ్ లో కాజల్ షేర్ చేసిన కొన్ని ఫొటోలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారాయి. ఇందులో ట్రెడిషనల్ వేర్ లో ఎంతో అందంగా కనిపించిందీ అందాల తార. వీటిని చూసిన అభిమానులు, నెటిజన్లు క్రేజీ కామెంట్లు పెడుతున్నారు. దివి నుండి దిగి వచ్చిన చందమామల మెరిసిపోతున్నావంటున్నారు.



# క్రేజీ టాక్.. ఫైనల్‌గా సమంత కోరిక నెరవేరనుందా..?

బాలీవుడ్ స్టార్ యాక్టర్ షారుఖ్‌ఖాన్‌కు ప్రపంచ్యవాప్తంగా ఫ్యాన్ బేస్ ఏ రేంజ్‌లో ఉంటుందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ బీటౌన్ బాద్‌షా అభిమానుల్లో స్టార్ సెలబ్రిటీలు కూడా ఉంటారు. వారి జాబితాలో టాప్‌లో ఉంటుంది చెన్నై సోయగం సమంత . కింగ్ ఆఫ్ రొమాన్స్‌కు సామ్ వీరాభిమాని అని తెలిసిందే. ఓ ఇంటర్వ్యూలో తనకు షారుఖ్‌ఖాన్ తో కలిసి పనిచేయాలని ఉందని కూడా చెప్పింది. ఎప్పటినుంచో సామ్ మనసులో ఉన్న కోరిక నెరవేరనుందా..? అంటే అవుననే అంటున్నాయి తాజా వార్తలు. షారుఖ్‌ఖాన్ సినిమాలో నటించే ఛాన్స్ కొట్టేసిందన్న వార్త ఒకటి ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. లేటెస్ట్ టాక్ ప్రకారం రాజ్‌కుమార్ హిరానీ దర్శకత్వంలో షారుఖ్ ఖాన్ చేయనున్న సినిమాలో సామ్‌ను తీసుకుంటున్నారని బీటౌన్‌లో వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. ఒకవేళ ఇదే నిజమైతే రాజ్‌కుమార్ హిరానీతో సమంతకు ఇది మొదటి సినిమా కానుండగా.. డంకీ తర్వాత షారుఖ్‌ఖాన్ రెండో మూవీ కానుంది ప్రస్తుతానికి అధికారిక ప్రకటన ఏం రాకున్నా మూవీ లవర్స్, అభిమానులు మాత్రం ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు. ఈ మూవీ అన్నీ అనుకున్నట్టుగా కుదిరితే దేశభక్తి నేపథ్యంలో రానున్న మరో యాక్షన్ ప్యాక్‌డ్ సినిమా కానుందట. మరి దీనిపై మేకర్స్ ఏదైనా క్లారిటీ ఇస్తారేమో చూడాలి. సమంత ప్రస్తుతం బాలీవుడ్ యాక్టర్ వరుణ్ ధవన్‌తో కలిసి సిటడెల్ వెబ్‌సిరీస్‌లో నటిస్తుందని తెలిసిందే.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**